ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 187 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 15 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## మోడీతో ఆప్ సీఎం భేటీ

### సీఎంగా బాధ్యతలు చేపట్టాక కలిసినట్లు అతిషి వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారంనాడు కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆమె ప్రధానిని కలుసుకున్నారు. సమావేశం ఎజెండా ఏమిటనేది మాత్రం వెంటనే తెలియలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు, ప్రభుత్వానికి ..మిగతా 2లో



## ఫాక్స్‌కాన్ కంపెనీ పనులను పర్యవేక్షించిన సీఎం రేవంత్

### రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ లో నూతనంగా ఏర్పాటు అవుతున్న ఫాక్స్ కాన్ కంపెనీ పనులను పరిశీలించేందుకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఫాక్స్ కాన్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, కేఎల్ఆర్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి, మంత్రి కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కంపెనీని సందర్శించారు. ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కంపెనీ పురోగతి, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫాక్స్ కాన్ చైర్మన్ యాంగ్ లియూ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఫాక్స్ కాన్ కంపెనీని సీఎం కోరారు.

# తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు

### 2,900 ఎకరాలలో 12 లక్షల చెట్ల నరికివేతకు సిద్ధమైన కాంగ్రెస్
### మూసీ ఉనికినే దెబ్బతీసేలా రాడార్ సెంటర్
### ఇక మూసీ సుందరీకరణలో అర్థం లేదు
### వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): వికారాబాద్ జిల్లా దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో దీనిని రాకుండా చూశామని అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఓ వైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడమేమిటని కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తుండటాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. రామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ చెప్పారు. దాదాపు 2,900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికివేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ..మిగతా 2లో

## డోనాల్డ్ ట్రంప్‌పై మరోమారు హత్యాయత్నం

### రెండు గన్‌లతో సంచరించిన వ్యక్తి అరెస్ట్



న్యూయార్క్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై మరోసారి హత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఇటీవల కాలిఫోర్నియాలోని కోచెల్లాలో నిర్వహించిన ట్రంప్ ర్యాలీ నిర్వహిస్తున్న ..మిగతా 2లో

## సమాజ శ్రేయస్సులో సంస్థల పాత్ర

### ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్




స్టాక్‌మోమ్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): ఆర్థికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి వరించింది. రాయల్ స్వీడిష్ అకాడమి ఆఫ్ సైన్సెస్ ఈ అవార్డును ప్రకటించింది. మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన డారన్ ఏస్‌మొగ్లు, ..మిగతా 2లో

## కొండా సురేఖపై... కేటీఆర్ పరువు నష్టం

### 18వ తేదీకి వాయిదా వేసిన నాంపల్లి కోర్టు



హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షులు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్లను కోర్టు రికార్డు చేయనుంది. తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేలా మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ది కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ గతంలోనే లీగల్ నోటీసులు ..మిగతా 2లో

## క్యాట్‌ను ఆశ్రయించిన... ఆ నలుగురు ఐఏఎస్‌లు

### తెలంగాణలోనే కొనసాగించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వేరుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై ..మిగతా 2లో



## హెజ్బొల్లా భీకర దాడి

### ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ దుర్మరణం?



లెబనాన్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): ఏడాదిగా సాగుతున్న హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కీలక మలుపు. ఇటీవలి కాలంలో హమాస్ ను వదిలేసి లెబనాన్ ఉగ్ర సంస్థ హెజ్బొల్లాను టార్గెట్ చేసిన ఇజ్రాయెల్ కు భారీ షాక్ ఎవరూ ఊహించని విధంగా, కనీసం కలలో కూడా తలచుకోని రీతిగా ఇజ్రాయెల్ కు ఎదురుదెబ్బ తగిలింది. అది కూడా ఏకంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ..మిగతా 2లో



## సాయిబాబాకు ఘనంగా నివాళి

### గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన ప్రముఖులు
### అనంతరం గాంధీ ఆస్పత్రికి బాడీ అప్పగింత

హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివ దేహానికి పలువురు నివాళులర్పించారు. అనంతరం ఇంటికి తరలించగా పలువురు నివాళి అర్పించారు. తదుపరి పార్థివదేహాన్ని గాంధీ ఆస్పత్రికి అప్పగించారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద సీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు. సాయిబాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్‌రహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్‌పార్కు వద్ద 5 నిమిషాల సంతాప సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా, పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతి ఇవ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ..మిగతా 2లో

# గగన్ పహాడ్‌లో సమస్యలు పరిష్కరించండి

## బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వినయ్ రెడ్డి.. రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు



డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కు గగన్ పహాడ్ సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు వినయ్ రెడ్డి

రాజేంద్ర నగర్, అక్టోబర్ 14(ప్రభాత ఉదయం) గగనపహాడ్ లో ప్రజలు రోడ్లు, డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్ ను కలిసి బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ సు రెడ్డి వినయ్ కుమార్ రెడ్డి పార్టీ నాయకులు మాగాని శివకుమార్, సామా రాహుల్ రెడ్డి తో కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎందుకు పట్టించుకోవటం లేదని వినయ్ కుమార్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. బస్తీలో గుంతల మయంగా మారిన రోడ్లు, డ్రైనేజ్ పైప్ లైన్ పగిలి రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అయినా అధికారులు పట్టించుకోవటం లేదని వినయ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ప్రజలు నాలుగు సార్లు గెలిపించిన చిన్న సమస్యలు కూడా పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. రోడ్లపై డ్రైనేజీ పొంగి పొర్లుతుండటం వల్ల దుర్వాసన దోమల బెడద తో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, రోడ్లు గుంతల మయంగా మారడం వల్ల ప్రమాదాల వారిని పడుతున్నారని ఆయన డిప్యూటీ కమిషనర్ కు అందుకు డిప్యూటీ కమిషనర్ రవికుమార్ సానుకూలంగా స్పందించి క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తారన్నారు.

# కార్తీక్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 14 (ప్రభాత ఉదయం ) విజయదశమిని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాఘవేందర్ యాదవ్, యాదగిరి భాస్కర్, అంజి ధనుంజయ, గుత్తి మల్లేష్ లు ఉన్నారు.



కార్తీక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మార్కండేయ నగర్ నాయకులు



పద్మశ్రీ కిన్నెర మొగులయ్యను సన్మానిస్తున్న రాచకొండ సిపి సుధీర్ బాబు

# పద్మశ్రీ మొగులయ్యకు అండగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

ఎల్బీనగర్, అక్టోబర్ 14(ప్రధాత ఉదయం)పద్మశ్రీ మొగులయ్యకు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అండగా నిలిచారు. పద్మశ్రీ కిన్నెర మొగులయ్య కి ప్రభుత్వం ఇచ్చిన భూమిలో గోడలను గుర్తు తెలియని దుండగులు కూల్చివేయడంతో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ను ఎల్ బి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో మొగులయ్య కలిసి ఫిర్యాదు చేశారు. కమిషనర్ సుధీర్ బాబు సమస్య వివరాలను మొగులయ్య నుండి తెలుసుకుని భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని అతనికి హామీ ఇచ్చారు. ఆనంతరం కమీషనర్ సుధీర్ బాబు మొగులయ్య ని గౌరవ పూర్వకంగా సత్కరించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్య కి తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం భాగ్ హయత్ నగర్ సర్వే నెం.159 లో 600 గజాల భూమిని మంజూరు చేసింది. మొగులయ్య సదరు ఫ్లాట్ కు చుట్టూ ఫ్రీ కాస్ట్ గోడ నిర్మించుకున్నారు. ఈనెల 11వ తేదీన ఉదయం 08:00 గంటల సమయంలో మొగులయ్య తన ప్లాట్ వద్దకు వెళ్లి చూసేసరికి ఉత్తరం వైపు ఉన్న ఫ్రీ కాస్ట్ గోడను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చి వేశారు. మొగులయ్య తన ప్లాటును గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నించాలని 11 తేదీ న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు .తక్షణమే స్పందించిన అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ విషయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మొగులయ్య ని ఎల్ బి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడి తాను మరల ఫ్రీ కాస్ట్ గోడ పునర్ నిర్మించుకొనుటకు తగిన తోడ్పాటు గురించి మొగులయ్య నుండి వివరాలు స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని ఈ కేసులో తదుపరి విచారణ చేసి గుర్తుతెలియని నేరస్థులను పట్టుకొని చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్, హయత్ నగర్ సిఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు



స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

# వైభవంగా వెంకటగిరి స్వామి కళ్యాణం

కొత్త కోట, అక్టోబర్ 14(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ సమీపంలో వెంకటగిరి క్షేత్రం లో వెలిసిన శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభోగంగా నిర్వహించారు. పూజలు అనంతరం అమ్మవారికి మంత్రోచ్చరణల మధ్య మేళ తాళాలతో స్వామివారి కళ్యాణం శనివారం విజయదశమి పండుగ రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు.శోభయమానంగా అలంకరించి కళ్యాణ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో జిలకర బెల్లం తదితర పూజలు అనంతరం అమ్మవారికి మంగళసూత్రధారణ జరిపించారు. స్వామి వారి జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం రోజున వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి విగ్రహాలను ఆలయం అర్చకులు పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి కళ్యాణ మండపంలో అర్చకుల పేద మంత్రాలతో కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సింగరా ఆచార్యులు, కిట్టు స్వామి, అమిత్ స్వాములు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు.ఆలయ గర్భగుడి నుండి ఉత్సవ మూర్తి విగ్రహాలని కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి కళ్యాణం నిర్వహించిన తర్వాత పల్లకిలో కూర్చోబెట్టి పూజలు చేసి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.స్వామి వారి భక్తులు పల్లకి సేవతో గోవింద నామస్మరణల మధ్య భుజాలపై పల్లకిని మోస్తూ ఆలయం చుట్టూ భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యక్షణాలు చేస్తూ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.ఈ కళ్యాణ కార్యక్రమంలో గొల్ల బాబు, వేముల శ్రీనివాస్ రెడ్డి,నరోత్తం రెడ్డి, బలిజేపల్లి శ్రీనివాసులు శెట్టి, కురుమూర్తి సాగర్, గంగు బాల్ రెడ్డి, పాలెం రాంబాబు రెడ్డి, సతీష్ కుమార్, సంబరి భాస్కర్, వెంకట్ రెడ్డి, శివశంకర్ తదితరుల కుటుంబాలు కళ్యాణంలో పాల్గొన్నారు.



గంజి లాలీశ్వర్‌ను సన్మానిస్తున్న జై మాతాది అసోసియేషన్ ప్రతినిధులు

# రూ.3.79 లక్షలు పలికిన అమ్మ వారి పట్టు చీర

బుద్వేల్, అక్టోబరు14(ప్రభాత ఉదయం): పద్మశాలిపురం లోని బులక్ష్మమ్మ. దేవాలయం లో జై మాతాది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మ వారి పట్టు చీర వేలం పాటలో రూ.3.79 లక్షలు పలికింది. జై మాతాది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23వ దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి యొక్క పట్టుచీర ను గంజి లాలీశ్వర్ రూ.3.79 లక్షలకు చీరను దకీచుకున్నారు . ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు లాలీశ్వర్ ను సన్మానించారు. అమ్మవారి యొక్క కృప లాలీశ్వర్ కుటుంబ సభ్యులందరికి ఉండాలని కోరుకున్నారు.

# చోరీ కేసులో నిందితుడు రిమాండ్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రభాత ఉదయం)గద్వాల మండలం పూడూరు గ్రామంలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు చేసి సోమవారం రిమాండుకు తరలించినట్లు గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... గద్వాల మండలం పూడూరు గ్రామానికి చెందిన బోయ బీచుపల్లికి అనే వ్యక్తియొక్క తులం బంగారం ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకపోవడంతో బాధితుడు గద్వాల రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేసి బోయ రాఘవేందర్ ను అదుపులోకి తీసుకున్నా రు. సోమవారం నిందితుడిని గద్వాల కోర్టులో హాజరుపరచగా... న్యాయమూర్తి ఆదేశాల మేరకు బోయ రాఘవేందర్ ను 14 రోజులు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడి నుంచి తులం బంగారంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ప్రేమయ్య చిత్రపటానికి పుష్పాంజలు ఘటి స్తున్న నాయకులు

# నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి ప్రేమయ్య

## కొత్తకోటలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

### బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

కొత్తకోట, అక్టోబర్ 14(ప్రభాత ఉదయం) నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి ఎస్ఆర్ ప్రేమయ్య అని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. ఇటీవలే అకాల మరణం చెందిన ప్రేమయ్య సంస్మరణ సభ కొత్తకోటలోని ప్రేమయ్య నివాసంలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన రాచాల ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధ్యానరత్న అవార్డు గ్రహీత ప్రేమయ్య మృతి బాధాకరమని, కడ్తాల్ మహేశ్వరం మహా పిరమిడ్ ట్రస్ట్ జీవితకాల సభ్యుడిగా ఉన్న ప్రేమయ్య గతంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి శ్రమశక్తి,అవార్డును కూడా పొందాడని గుర్తు చేశారు.అయన బ్రతికినంత కాలం స్వేచ్ఛ,సమానత్వం కోసం పోరాటం చేశారని, చివరి శ్వాస వరకు ప్రజల మధ్య ఉంటూ, ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఆయనకు రాజకీయంగా ఎన్నో పదవులు అనుభవించే అవకాశం వచ్చినప్పటికీ వాటిని సున్నితంగా తిరస్కరించారని, ఎల్లప్పుడూ పేద వర్గాల అభ్యున్నతి కోసమే పరితపించేవారన్నారు. మేము కూడా అయన నుంచి స్ఫూర్తి పొందిన వాళ్ళమే అని, ఆయన ఆశయ సాధన కోసం పనిచేస్తామని అన్నారు. పేద వర్గాల అభ్యున్నతికై నిరంతరం కృషి చేసిన ప్రేమయ్య విగ్రహాన్ని అందరి సహకారంతో కొత్తకోటలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రేమయ్య కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయేజ్, మిషేక్, ప్రసాద్, మహేందర్ నాయుడు, బిఆర్ఎస్ నాయకులు సత్యం యాదవ్, ఉపాధ్యాయ సంఘం నేత భక్తరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన రైతు కుటుంబ సభ్యులకు భీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

# రైతు బీమా 5 లక్షల రూపాయలు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రభాత ఉదయం) అనారోగ్యంతో మృతి చెందిన రైతు కుటుంబ సభ్యులకు గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి భీమా చెక్కును అందజేశారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు వడ్డే వెంకటేష్ అనారోగ్యం తో మరణించారు . మృతి చెందిన వెంకటేష్ రైతు భార్య వి. శశికళ కు ప్రభుత్వం తరుపున ఐదు లక్షల బీమా చెక్కును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని రైతు వెంకటేష్ కుటుంబ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, నాయకులు చక్రధర్ రావు, జి.వేణుగోపాల్ , ఉరుకుందు, రాఘవేంద్ర రెడ్డి, గోపి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో రైతు ఆత్మహత్య యత్నం

## హైదరాబాద్ ప్రజా భవన్ లో ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కరించలేదు

### నా భూమి నా పేరున మార్పించండి

### బాధిత రైతు పరశురాముడు ఆవేదన

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రభాత ఉదయం)ప్రజావాణి కార్యక్రమంలో పురుగుల మందు తాగి ఓ రైతు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చోటు చేసుకుంది. అయిజ మండలం గుడుదొడ్డి గ్రామానికి చెందిన పరుశరాముడుకి యాపలదిన్నె గ్రామ శివారులో తన పొలం ఇతరులపై అయిజ ఎమ్మార్వో రిజిస్టర్ చేశాడని ఆరోపిస్తు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశాడు. తన భూమి తనకు రిజిస్టర్ చేయాలని వేడుకున్న ఫలితం లేకపోయింది. దీంతో జిల్లా కలెక్టర్ ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన పోలీసులు రైతుని గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రజావాణిలో ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని, గత జూలై నెలలో కూడా ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ముందు పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించాడు. తనకు జరిగిన అన్యాయంపై ఐజ మండలం గుడు దొడ్డి గ్రామం నుంచి కుటుంబ సభ్యులు అంతా కలిసి కాలినడకన హైదరాబాద్ ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లి అక్కడ కూడా వినతి పత్రం సమర్పించినట్లు బాధితుడు తెలిపారు. అయిన అధికారుల నుంచి ఎలాంటి సమాధానం లేకపోవడంతో విసుగు చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు పేర్కొన్నాడు. తమకు న్యాయం చేసి తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కుటుంబ సభ్యులు విలపిస్తూ వేడుకుంటున్నారు.



మొదటి పశు వైద్య కోర్స్ ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న విద్యార్థిని స్ఫూర్తి

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన యూజీ వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన కోర్సుల కౌన్సిలింగ్

### రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో తొలి అడ్మిషన్ పొందిన ఎం స్ఫూర్తి

రాజేంద్రనగర్, అక్టోబర్ 14(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన యూజీ (అండర్ గ్రాడ్యుయేట్) కోర్సులలో ప్రవేశాలకు కౌన్సిలింగ్ సోమవారం ప్రారంభమైంది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ఈ కౌన్సిలింగ్ ను రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి ప్రారంభించారు. తెలంగాణ ఎప్సెట్ - 2024 లో 369 ర్యాంకు పొందిన ఎం.స్ఫూర్తి రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో తొలి అడ్మిషన్ పొందింది. అలాగే, 431, 550 ర్యాంకు పొందిన వై.శేషపద్మిని ఎస్. ధరణి కుమార్ కూడా రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో బీవీఎస్సీ కోర్సులో సీటు పొందారు. అయితే, 732 వ ర్యాంకు వచ్చిన మహమ్మద్ సోహెల్ వరంగల్ వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో సీట్ తీసుకున్నాడు. వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన కోర్సులలో చేరడం వల్ల విద్యార్థులకు ఉన్న ఉపాధి ఉన్నత విద్యా అవకాశాల గురించి ఆయా విశ్వవిద్యాలయాల అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ గోపాల్ రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జయశ్రీ, డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ విజయలక్ష్మి, ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆధ్వర్యంలో ఈ తొలి విడత కౌన్సిలింగ్ ప్రారంభమైంది.

# పవన్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్

## త్వరలోనే హరి హర వీరమల్లు నుంచి తొలి పాట రిలీజ్



సామ్రాజ్యవాదులు, అణచివేతదారులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం ఓ యోధుడు చేసిన అలుపెరగని పోరాటమే హరిహరవీరమల్లు అంటూ ఇప్పటికే మీద భారీ అంచనాలు పెంచేశారు మేకర్స్. అంతా బాగానే ఉంది... నెక్స్ట్ షెడ్యూల్ ఎప్పటి నుంచీ అని ఆరా తీస్తున్న వారి కోసం చాలా విషయాలే చెప్పుకొచ్చారు.. ఆ డీటైల్స్ మనం కూడా మాట్లాడుకుందాం పదండి.. సామ్రాజ్యవాదులు, అణచివేతదారులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం ఓ యోధుడు చేసిన అలుపెరగని పోరాటమే హరిహరవీరమల్లు అంటూ ఇప్పటికే మీద భారీ అంచనాలు పెంచేశారు మేకర్స్. అంతా బాగానే ఉంది... నెక్స్ట్ షెడ్యూల్ ఎప్పటి నుంచీ అని ఆరా తీస్తున్న వారి కోసం చాలా విషయాలే చెప్పుకొచ్చారు.. ఆ డీటైల్స్ మనం కూడా మాట్లాడుకుందాం పదండి.. అప్పుడెప్పుడో బ్రోతో స్క్రీన్ మీదకు వచ్చారు. ఆ తర్వాత ఆయన మేకప్ వేసుకోనేలేదు అని బెంగ పెట్టుకున్న అభిమానుల గురించి ఆలోచించారు పవర్‌స్టార్. మేకప్ కిట్ సిద్ధం చేయమని సిగ్నల్స్ ఇచ్చేశారు. అక్టోబర్ 14 నుంచి హరిహరవీరమల్లు షూటింగ్ మొదలు కాబోతోంది. 18 నుంచి పవన్ కల్యాణ్ సెట్స్ కి హాజరవుతారని న్యూస్. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తారు. నవంబర్ 10కి షూటింగ్ అంతా పూర్తి చేయాలన్నది ప్లాన్. దసరా సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్‌కి కూడా చాలా మంచి స్పందన వస్తోంది. ఈ లోని ఫస్ట్ సాంగ్‌ని త్వరలోనే విడుదల చేయబోతున్నారు. ఫస్ట్ సాంగ్‌ని తెలుగులో పవన్ పాడారు. ఈ పీరియాడిక్ యాక్షన్ మూవీకి కీరవాణి సంగీతం అందించారు. ప్రేక్షకులకు స్పెషల్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని అంటున్నారు మేకర్స్. వచ్చే ఏడాది ఎర్లీ సమ్మర్‌లో హరిహరవీరమల్లు హవా మామూలుగా ఉండదంటున్నారు మేకర్స్



# కెరీర్ ప్రారంభంలో అనేక ఒడిదుడుకులు

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవకాశాలు కోల్పోయానని చెప్పిన రకుల్.. గతంలో ప్రభాస్ సినిమా నుంచి తనను తొలగించడం గురించి మరోసారి మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభాస్ సినిమాలో తన స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభాస్ సరసన ఓ సినిమాలో నాకు అవకాశం వచ్చింది. ఒక షెడ్యూల్‌ను కూడా చిత్రీకరించారు. అప్పుడు నేను దిల్లీలో చదువుకుంటున్నా. దీంతో షెడ్యూల్ పూర్తి కాగానే తిరిగి దిల్లీ వెళ్లిపోయా. అక్కడికి వెళ్లాక రెండో షెడ్యూల్ కోసం ఎన్ని రోజులైనా ఫోన్ రాలేదు. నా స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు తర్వాత తెలిసింది. నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆ సినిమా నుంచి తొలగించేశారు. అప్పటికే ప్రభాస్‌– కాజల్‌ల కాంబినేషన్‌లో ఓ సినిమా వచ్చి మంచి విజయం సాధించింది. దీంతో మరోసారి ఆ జోడి రిపీట్ అయితే బాగుంటుందని భావించిన చిత్రబృందం నన్ను తొలగించి తనను తీసుకుంది. సినిమా అనేది ఓ వ్యాపారం.. ఇందులో కొత్తగా పరిశ్రమకు వచ్చిన అమ్మాయిలకు ఇలా జరగడం సహజమే. నాకు ఎన్నోసార్లు ఇలా జరిగింది. ఒక అవకాశం పోయినా.. దానికి మించింది మన కోసం ఎదురుచూస్తుంటుందని నేను భావిస్తా అని రకుల్ చెప్పారు. గతంలోనూ రకుల్ నెపోటిజం కారణంగా తనకు అవకాశాలు రాలేదని వెల్లడించారు. సినిమా ఛాన్స్‌లు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఇది విడుదల కానుంది.

# కంగువా డబ్బింగ్‌లో ఏఐ ఉపయోగం

## నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఆసక్తికర విషయం వెల్లడి

సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కంగువా' శివ దర్శకత్వంలో రూపొందుతుంది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా నెటిజన్లతో ముచ్చటించిన ఆయన 'కంగువా'లో ఏఐని ఉపయోగించినట్లు చెప్పారు. 'కంగువా'ను ఏకంగా 8 భాషల్లో ఒకేసారి రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన నిర్మాత ఓ విషయం పంచుకున్నారు. తమిళ వెర్షన్‌కు సూర్య డబ్బింగ్ చెప్పగా.. మిగతా భాషల్లో ఏఐ సాయంతో డబ్బింగ్ పనులు పూర్తి చేయనున్నాం. డబ్బింగ్ పనుల కోసం కోలీవుడ్‌లో ఏఐని ఉపయోగించడం ఇదే తొలిసారి. ఇటీవల విడుదలైన 'వేట్టయన్'లో అమితాబ్‌బచ్చన్ వాయిస్‌లో మార్పుల కోసం ఏఐను ఉపయోగించారు. ఇప్పుడు పూర్తిగా డబ్బింగ్ కోసం మేం దీన్ని ప్రయోగిస్తున్నాం. ఇది విజయవంతమవుతుందని భావిస్తున్నాం. ఈ చిత్రం అన్ని ప్రధాన భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్, ఫ్రెంచ్, స్పానిష్‌లలో విడుదల కానుంది. చైనీస్, జపనీస్ విడుదల తేదీలను కూడా త్వరలోనే ప్రకటిస్తాం అని నిర్మాత జ్ఞానవేల్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.1000 కోట్ల కలెక్షన్స్ చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు నిర్మాత ఇటీవల చెప్పారు. పార్ట్ 2, పార్ట్ 3 కథలు సిద్ధంగా ఉన్నాయని.. పార్ట్ 1 విజయం ఆధారంగా వాటిని తెరకెక్కించేలా ప్లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు. త్రీడీలోనూ అలరించనున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దిశా పఠానీ కథానాయిక. బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. జగపతి బాబు, యోగిబాబు, కోవై సరళ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# శ్రీలీల పాత్రలో మమితా?

తమిళ అగ్ర హీరో విజయ్ తన చివరి చిత్రాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఓ ఆసక్తికరమైన వార్త వినిపిస్తున్నది. బాలకృష్ణ 'భగవంత్ కేసరి' రీమేక్‌గా ఈ సినిమా రూపొందనున్నదని చెన్నై సమాచారం. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో మమితా బైజు ప్రధాన భూమిక పోషిస్తున్నది. తెలుగులో శ్రీలీల చేసిన పాత్రనే తమిళంలో మమితా బైజు పోషిస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వినిపిస్తున్న వార్తలు కూడా దానికి బలాన్నిస్తున్నాయి. బాలయ్య సినిమాలో శ్రీలీల తన నటనతో ఆకట్టుకున్నది. యాక్షన్ సీన్స్‌లోనూ అదరగొట్టేసింది. మరి మమితా ఆ స్థాయిలో ఆకట్టుకుంటుందా? అనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. మరి విజయ్, పూజా, మమితా కాంబో ఆడియన్స్‌కి ఎలాంటి ట్రీట్ అందిస్తుందో చూడాలి.



# సందీప్ కిషన్ హీరోగా మజాకా



ఈ మధ్యన రవితేజ వరుస చిత్రాలు విడుదలైనా ఏదీ సరిగ్గా విజయం సాధించలేదు. 'ధమాకా' ఒక్కటే హిట్‌గా నిలిచి వంద కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన నక్కిన త్రినాథరావు పై టాలీవుడ్‌లో హీరోలకు నమ్మకం పెరిగింది. ఇప్పుడు ఆయన 'మజాకా' సినిమా తీస్తున్నారు. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. ఈ సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'మజాకా' తరవాత నక్కిన త్రినాథరావు రవితేజతో ఓ మరో సినిమా చేయబోతున్నట్టు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. అందుకు సంబంధించిన కథ కూడా సిద్ధం చేసుకొన్నట్టు సమాచారం. 'ధమా?కా' విడుదలైన వెంటనే నక్కిన త్రినాథరావుతో మరో సినిమా చేయడానికి రవితేజ ఆసక్తి చూపించారు. అయితే.. రవితేజ చేతిలో అప్పటికే చాలా సినిమాలున్నాయి. మరోవైపు నక్కిన త్రినాథరావు కూడా వేరే నిర్మాతల దగ్గర అడ్వాన్సు తీసుకొన్నారు. అందుకే రవితేజతో సినిమా కాస్త ఆలస్యమైంది. అయితే 'మజాకా' పూర్తయిన వెంటనే రవితేజతో సినిమా ఉండబోతోందని ఇన్ సైడ్ వర్గాలు నుంచి సమాచారం. 'ధమాకా' సమయంలోనే రవితేజకు మరో లైన్ చెప్పి 'ఓకే' చేయించుకొన్నాడు నక్కిన. 'మజాకా' పనులు ఓ వైపు జరుగుతున్నా, మరో రైటింగ్ టీమ్ తో రవితేజ కథపై చర్చలు జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రవితేజ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల రవితేజకు ఆపరేషన్ జరగడం వల్ల, ఆ సినిమా షూటింగ్‌కు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే ఫిబ్రవరి, మార్చ్ నాటికి రవితేజ సినిమా షూటింగ్ పూర్తయ్యే అవకాశాలున్నాయి. వేసవిలో రవితేజ సినిమా విడుదల అవుతుంది. ఆ తరవాత నక్కిన సినిమా పట్టాలెక్కుతుంది. ఈలోగా నక్కిన 'మజాకా' కూడా వచ్చేస్తుంది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.